చైర్మన్ కార్యాలయం
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

Rc. No. 202/R & T/Rect.2/2016-10 తేదీ : 22.11.2016

## పి.సి. సివిల్ / ఏ.ఆర్. / వార్డర్స్ (స్త్రీపురుషులు) పోస్టులకు పి.ఎం.టీ, పి.యి.టి టెస్టుల ప్రకటన

పి.సి.సివిల్ / ఏ.ఆర్ (స్త్రీపురుషులు), వార్డర్లు (స్త్రీపురుషులు) పోస్టులకు ప్రిలీమినరీ పరీక్ష 06.11.2016తేదీన జరిగింది. ఇందులో 1,16,217 మంది అభ్యర్థులు క్వాలిఫై అయ్యారు. క్వాలిఫై అయిన అభ్యర్థుల కొరకు పి.ఎం.టి, పి.యి.టి. టెస్టులు జిల్లా కేంద్రాలన్నింటా జరుగుతాయి. క్రింద ఇవ్వబడిన షెడ్యూల్ ప్రకారం జరుగుతాయి.

| క్ర.సం. | పరీక్షా కేంద్రం | పి.ఎం.టి., పి.యి.టి కేంద్రం | ప్రారంభతేదీ | ముగిసిన తేదీ | పురుష అభ్యర్థులు | మహిళాఅభ్యర్థులు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1 | టెక్కలి, శ్రీకాకుళం | శ్రీకాకుళం | 05.12.2016 | 09.12.2016 | 4212 | 541 | 4753 |
| 2. | బొబ్బిలి<br>విజయనగరం | విజయనగరం | 12.12.2016 | 21.12.2016 | 7885 | 1332 | 9217 |
| 3. | విశాఖపట్నం<br>అనకాపల్లి | విశాఖపట్నం | 05.12.2016 | 17.12.2016 | 11210 | 1431 | 12641 |
| 4. | కాకినాడ<br>రాజమండ్రి | కాకినాడ | 12.12.2016 | 23.12.2016 | 10810 | 1101 | 11911 |
| 5. | భీమవరం<br>ఏలూరు | ఏలూరు | 01.12.2016 | 08.12.2016 | 5865 | 607 | 6472 |
| 6. | విజయవాడ1<br>విజయవాడ2<br>మచిలీపట్నం | మచిలీపట్నం | 05.12.2016 | 19.12.2016 | 12262 | 1348 | 13610 |
| 7. | గుంటూరు<br>నరసారావుపేట | గుంటూరు | 05.12.2016 | 16.12.2016 | 10710 | 957 | 11667 |
| 8. | ఒంగోలు | ఒంగోలు | 01.12.2016 | 06.12.2016 | 5554 | 425 | 5979 |
| 9. | నెల్లూరు<br>కావలి | నెల్లూరు | 09.12.2016 | 14.12.2016 | 5453 | 397 | 5850 |
| 10. | తిరుపతి<br>చిత్తూరు<br>పుత్తూరు | చిత్తూరు | 17.12.2016 | 24.12.2016 | 7017 | 828 | 7845 |
| 11. | కడప<br>పొద్దుటూరు<br>రాజంపేట | కడప | 01.12.2016 | 10.12.2016 | 7949 | 774 | 8723 |
| 12. | గూటి<br>అనంతపురం | అనంతపురం | 13.12.2016 | 19.12.2016 | 4953 | 744 | 5697 |
| 13 | నంద్యాల<br>కర్నూలు | కర్నూలు | 08.12.2016 | 20.12.2016 | 10695 | 1067 | 11762 |

అభ్యర్థులు సమర్పించిన సమాచారాన్ని ఎలాంటి వెరిఫికేషను లేకుండా ప్రిలిమినరీ పరీక్షల ఫలితాలు ప్రకటించడం జరిగింది కాబట్టి అభ్యర్థులు రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో తర్వాతి టెస్టుల్లో అంటే పి.ఎం.టి., పి.యి.టి. టెస్టుల్లో పాల్గొనడం అన్నది ఒరిజినల్ సర్టిఫికేట్లు దాఖలు చేయడంపై ఆధారపడి ఉంటుంది. యస్.యస్.సి.సర్టిఫికేటు, విద్యార్హతల సర్టిఫికేట్లు, కులధృవీకరణ పత్రం, నేటివిటీ సర్టిఫికేటు, మాజీ సైనికుల సర్టిఫికేటు తదితర సర్టిఫికేట్లన్నీ, రిజర్వేషన్లకు, వయోపరిమితిలో మినహాయింపులకు అవసరమైన సర్టిఫికేట్లన్నీ సమర్పించవలసి ఉంది. ఒరిజినల్ సర్టిఫికేట్లు సమర్పించడానికి మరింత వ్యవధి కావాలని చేసే రిక్వెస్టులేవీ స్వీకరించబడవు. అలాగే పి.ఎం.టీ., పి.యి.టి. టెస్టుల కోసం సెంటరును మార్చమని అడిగే రిక్వెస్టులేవీ స్వీకరించబడవు. రాతపరీక్షల సందర్భంగా తీసుకున్న బయోమెట్రిక్ డాటాతో అనుసంధానం చేసినందువల్ల ఈ రిక్వెస్టులు స్వీకరించడం సాధ్యపడదు. పి.ఎం.టి.,పి.యి.టి. టెస్టుల కోసం హాల్ టిక్కట్లును 25.11.2016 తేదీ నుంచి వెబ్ సైటు recruitment.appolice.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అభ్యర్థులు అప్లికేషను ఫారం 2 కూడా సమర్పించవలసి ఉంది. అందులో వారు యూనిట్ ప్రాధాన్యతను, ఇతర వివరాలను రాయవలసి ఉంటుంది. మొదటి అప్లికేషనులో ఈ వివరాలు తీసుకోబడలేదు. అప్లికేషను ఫారం 2 దాఖలు చేయవలసిన పద్ధతి గురించిన వివరాలు తర్వాత తెలియజేయబడతాయి. పి.ఎం.టీ., పి.యి.టి. టెస్టులు ఒకేరోజు జరుగుతాయి. రెండు విడతలుగా జరుగుతాయి. మొదట ఫిజికల్ మెజర్‌మెంట్స్ టెస్టు జరుగుతుంది. ఎత్తు, ఛాతీ/ బరువు కొలతలు తీసుకోవడం జరుగుతుంది. తర్వాత 1600మీటర్ల పరుగు. పి.ఎం.టీ.లోను, 1600 మీటర్ల పరుగులోను క్వాలిఫై కావడం తప్పనిసరి. పి.ఎం.టీ.లో క్వాలిఫై కాలేకపోయిన వారు అప్పీలు చేసుకోవచ్చు. చివరి రోజున అప్పీలు పరిశీలించడం జరుగుతుంది.. పి.ఎం.టీ.లో క్వాలిఫై అయిన తర్వాత 1600 మీటర్ల పరుగులో ఫెయిలైనవారు అనర్హులుగా వెనక్కిపంపబడతారు. పి.ఎం.టీ.లోను 1600 మీటర్ల పరుగులోను క్వాలిఫై అయినవారికి రెండుమూడు గంటల బ్రేక్ ఇవ్వబడుతుంది. ఆ తర్వాత 100 మీటర్ల పరుగు, లాంగ్‌జంప్ ఉంటాయి. పి.సి.సివిల్ లేదా వార్డర్ పోస్టులకు మాత్రమే ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 1600 మీటర్ల పరుగులో క్వాలిఫై అయిన తర్వాత ఒక్క ఈవెంట్ లో క్వాలిఫై అయితే చాలు. అంటే 100 మీటర్ల పరుగు లేదా లాంగ్‌జంప్‌లలో ఏదో ఒకదానిలో క్వాలిఫై కావాలి. కాని, పి.సి.ఏ.ఆర్‌కు ధరఖాస్తు చేసుకున్నవారు మూడు ఈవెంట్లలోను క్వాలిఫై కావాలి. వారి ప్రతిభ ఆధారంగా మార్కులు ఇవ్వడం జరుగుతుంది. బ్రేక్ ఇచ్చినప్పుడు సర్టిఫికేట్ల వెరిఫికేషన్, డాటా ఎడిటింగ్ జరుగుతాయి. చివరి రాతపరీక్ష 22.01.2017 తేదీన ఉదయం 10గం. నుంచి మధ్యాహ్నం 1 గం. వరకు 6 కేంద్రాలలో జరుగుతుంది. విశాఖపట్నం, కాకినాడ, విజయవాడ, గుంటూరు, తిరుపతి, కర్నూలు కేంద్రాలలో జరుగుతుంది. అప్లికేషన్ ఫారం 2 దాఖలు చేస్తున్నప్పుడు అభ్యర్థులు తమకు అనుకూలమైన కేంద్రం ఎంచుకోవచ్చు. అప్లికేషన్ ఫారం 2 సమర్పిస్తున్నప్పుడు అవసరమైతే మార్పులు చేసుకోవచ్చు.

అతుల్ సింగ్ ఐ.పి.యస్
చైర్మన్
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్